BBC LEARNING ENGLISH

# Essential English Conversation

## కొత్త వారిని కలిసినప్పుడు: సమీక్ష

*This is not a word-for-word transcript*

హలో! బావున్నారా? Essential English Conversationలకి స్వాగతం! ఇంగ్లీషులో మాట్లాడుకోవడానికి తప్పనిసరి ఐన విషయాలని మీరిక్కడ నేర్చుకుంటారు. నా పేరు కల్యాణి.

ఇంతకు ముందు నాలుగు పాఠాలలో నేర్చుకున్న వాటిని ఇప్పుడు సాధన చేద్దురుగాని. మన పేర్లూ, ఊర్లూ, వృత్తులూ ఇంకా ఫోన్‌నంబర్లూ - ఇవి చెప్పడం, ఎదుటి వారివి కనుక్కోవడం – ఇవన్నీ నేర్చుకున్నాం, గుర్తుంది కదా.

ఇదిగో వీళ్లేం మాట్లాడుకుంటున్నారో వినండి.

**Sarah**
*Hello, I'm Sarah. What's your name?*

**Matthew**
*Hi. My name's Matthew. Nice to meet you.*

**Sarah**
*Where are you from?*

**Matthew**
*I'm from Leeds. How about you?*

**Sarah**
*I'm from Cardiff. What do you do?*

**Matthew**
*I'm an engineer.*

**Sarah**
*What's your phone number?*

**Matthew**
*It's 0113 496 0578.*


© British Broadcasting Corporation 2017

**Sarah**
*Thanks!*

ఏ మాత్రం గుర్తుందో తెలుస్తుంది, ఈ క్విజ్ చేసి చూద్దామా? ప్రశ్నా, తర్వాత కాసేపటికి జవాబూ వినిపిస్తాయి. ఆ గడువులో మీరు ఆలోచించుకుంటూ ఉండండి.

సరే మొదటి ప్రశ్న -

'నీ పేరేమిటి' అని ఎవరినైనా అడగాలంటే ఎలా అడుగుతారు'?

**Sarah**
*Hello, what's your name?*

'*నా పేరు ఫలానా ...*' అని మీ పేరు చెప్పండి.

**Matthew**
*My name's Matthew.*

'*నేను ఫలానా ...*' అంటూ కూడా మీ పేరు చెప్పొచ్చు.

**Matthew**
*I'm Matthew.*

ఇప్పుడు '*నిన్ను కలవడం నాకు సంతోషంగా ఉంది*'. అని చెప్పండి.

**Matthew**
*Nice to meet you.*

'*నువ్వెక్కడి నుంచి వచ్చావు ?*' అని అడగండి

**Matthew**
*Where are you from?*

*నేను ఫలానా ఊరి నుంచి వచ్చా*నంటూ మీ ఊరి పేరు కలిపి చెప్పండి.

**Matthew**
I'm from Leeds

దీనిలో మీరు దేశపు పేర్లు కూడా కలిపి చెప్పొచ్చు.

**Matthew**
*I'm from England.*

'*మరి నీ సంగతేమిటి ?*' అని ఎదుటి వారినడగండి.

**Matthew**
*How about you?*


© British Broadcasting Corporation 2017

'నువ్వేం చేస్తూ ఉంటావు?' అని అడగండి.

**Matthew**
*What do you do?*

వృత్తి గురించి అడిగేటప్పుడు “what do you do?” అని అంటాం, గుర్తుందిగా.

'**నేనొక ఇంజనీర్‌ని**' అని చెప్పండి.

**Matthew**
*I'm an engineer.*

'***నీ ఫోన్ నంబర్ ఏమిటి*** *?* ' అని అడగండి .

**Matthew**
*What's your phone number?*

'*0113 496 0578* ' అని చెప్పండి.

**Matthew**
*0113 496 0578*

చివరగా 'థేంక్స్!' అని చెప్పండి.

**Matthew**
*Thanks!*

కాస్త కష్టంగా ఉందా ... మరేం పర్లేదు, మళ్లీ చేసి చూద్దాం ఉండండి ...

ఇప్పుడు మళ్లీ విని, అనండి.

*Hello, I'm Sarah. What's your name?*

*Hi. My name's Matthew. Nice to meet you.*

*Where are you from?*

*I'm from Leeds. How about you?*

*How about you?*

*I'm from Cardiff.*


© British Broadcasting Corporation 2017

*What do you do?*

*I’m an engineer.*

*What’s your phone number?*

*It’s 0113 496 0578*

*Thanks!*

బ్రహ్మాండం – మొత్తం అంతా కలిపి మాట్లాడి చూద్దురు గాని. మరి సేరా వేసే ప్రశ్నలకు జవాబులివ్వండి.

**Sarah**

*Hello, I'm Sarah. What's your name?*

*What do you do?*

*Where are you from?*

*What’s your phone number?*

*Thanks!*

**భలే, ఇప్పుడు పూర్తిగా మరోసారి విని మీ జవాబులను సరి చూసుకోండి.**

**Sarah**
*Hello, I'm Sarah. What's your name?*

**Matthew**
*Hi. My name's Matthew. Nice to meet you.*

**Sarah**
*Where are you from?*

**Matthew**
*I’m from Leeds. How about you?*

**Sarah**
*I’m from Cardiff. What do you do?*

**Matthew**
*I’m an engineer.*


© British Broadcasting Corporation 2017

**Sarah**
*What's your phone number?*

**Matthew**
*It's 0113 496 0578.*

**Sarah**
*Thanks!*

భలే చక్కగా చేశారే, కొత్త వారిని కలిసినప్పుడు ఇంగ్లీష్‌లో మన పేర్లు, ఊర్లు, వృత్తులు ఇంకా ఫోన్‌నంబర్ల గురించి చెప్పడం, ఎదుటి వారివి కనుక్కోవడం – ఇవన్నీ తెలుసుకున్నారు కదా. రోజు వారీ ఇంగ్లీష్‌ను నేర్పే మరిన్ని కార్యక్రమాల కోసం మమ్మల్ని మళ్లీ కలవండి.  Bye!


© British Broadcasting Corporation 2017